# బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెర్వు, అక్టోబర్ 2 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని, అందుకే ప్రజలకు గులాబీ జెండానే శ్రీరామరక్ష అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సీపీ మేళ్లచెర్వు మండల అధ్యక్షుడు శాగంరెడ్డి కోటిరెడ్డి సోమవారం సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



కోటిరెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## రోడ్డు పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్ : పట్టణంలోని 19వ వార్డులో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. మినీ ట్యాంక్ బండ్, సమీకృత మార్కెట్, మోడ్రన్ లైబ్రరీతో పాటు ఏరియా ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం వార్డుకు చెందిన దివ్యాంగుడు రాజును ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, వార్డు కౌన్సిలర్లు అట్లూరి మంజులా హరిబాబు, గాయత్రీ భాస్కర్, బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, చామకూరి అంజి, కుంట సైదులు, చక్రాల నాగేశ్వర్‌రావు, జక్కుల కొమరయ్య, సైదమ్మ, పద్మ, లక్క శ్రీను, శ్రీదేవి, స్థానికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భువనగిరి జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

# వృద్ధులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 2 : సంక్షేమ చట్టాలపై వయోవృద్ధులు అవగాహన కలిగి ఉండాలని భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని చీమలకొండూరు పరిధిలో గల షిరిడీ సాయి వయోవృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు, జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులకు చట్టపరమైన హక్కులు, జాతీయ న్యాయ సేవ సంస్థ పథకాలను వివరించారు. గాంధీ మహాత్ముడు చూపిన మార్గంలో అందరు నడవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాది సరగడ జైపాల్, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యులు బాలేశ్వర్, మెడికల్ ఆఫీసర్ దివ్య పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ భారత్ దివాస్

భువనగిరి అర్బన్ : భువనగిరి కోర్టు ఆవరణలో సోమవారం స్వచ్ఛ భారత్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గం

మద్దిరాల, అక్టోబర్ 2 : గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లారపు కృష్ణ, ఉపాధ్యక్షులుగా మోడెం వెంకన్న, తాళ్లపల్లి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా రేసు వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా తాందారి ప్రతాప్, కార్యదర్శులుగా చామకూరి లింగయ్య, అనంతుల చంద్రయ్య, బత్తిని నర్సయ్య, గుండగాని వెంకన్న, కన్న నాగన్నతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కన్న వీరన్న, జిల్లా కోశాధికారి తొనుకునూరి అశోక్, నియోజకవర్గ అధ్యక్షుడు గుండ్ల నాగేందర్, చామకూరి మల్లయ్య, తీగల వెంకన్న, చామకూరి చంద్రయ్య, మల్లారపు కాశయ్య, ఉపేందర్, రమేశ్, వెంకన్న, శివ, నారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం మండలాధ్యక్షుడు వీరన్న

# బీఆర్‌ఎస్ అనుబంధ కమిటీల ఎన్నిక

ఆలేరు రూరల్, అక్టోబర్ 2 : మండలంలోని కొల్లూరులో బీఆర్‌ఎస్ అనుబంధ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. యువజన విభాగం అధ్యక్షుడిగా గాజుల పరమేశ్‌యాదవ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గ్యాదపాక అజయ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కొంతం సందీప్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ కొటగిరి జయమ్మ, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకటపాపిరెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్యావెంకటేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరుకొప్పుల కిష్టయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు అయిలి కృష్ణ, పాల సంఘం చైర్మన్ దార సురేశ్ పాల్గొన్నారు.

# 5న మామిడిపల్లిలో పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

నాగారం, అక్టోబర్ 2 : మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఈ నెల 5న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ, గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం హైద్రాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో టూరిజంశాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, గౌడ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్, చిత్తలూరి కృష్ణమూర్తి, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస‌గౌడ్



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ రేణుక

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

- ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కృషి చేయాలని ఎంపీపీ మన్నె రేణుకా లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం కుంచమర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అధిక నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్ర లింగరాజు, వార్డు సభ్యులు, కార్యదర్శి నవీన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి'

నూతనకల్, అక్టోబర్ 2 : ఈ నెల 4న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బక్కి బుచ్చయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి గౌడ కులస్తులు అధికంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిత్తలూరి నారాయణ, చౌగాని శ్రీనివాస్‌గౌడ్, చౌగాని వెంకటేశ్వర్లు, సున్నపు జలేందర్, పలుసు వెంకన్న, అనంతుల రాఘవులు, తొట్ల ఎల్లయ్య, పులుసు రవి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

# 6న ఫొటో ఎక్స్‌పో

నాగారం, అక్టోబర్ 2 : ఈ నెల 6 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలని ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి కోరారు. సోమవారం మండల కేంద్రంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఫొటోగ్రఫిలో వస్తున్న డిజిటలైజేషన్‌ను ఫొటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని, అందుకు ఫొటో ఎక్స్‌పో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొదిల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బండారు లాలు, నాగారం మండలాధ్యక్షుడు బొబ్బలి మహేశ్, కోశాధికారి తరాల కృష్ణ, ఉపాధ్యక్షులు చిలుకూరి రమేశ్, దేవరకొండ మురళి, ఇటికాల స్వామి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 2: మండలంలోని జూలూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం గ్రామంలో నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, రమేశ్, విటోబా, నాగార్జునాచారి, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమాదేవి, పూర్వ విద్యార్థులు విజయ, సౌజన్య, అమృత, ధనలక్ష్మి, జానకి, భార్గవి, శ్రీశైలం రామదాసు, సత్యనారాయణ, శ్రీనివాస్, శివరాజ్, రమేశ్, బాల నరసింహ, మహేశ్, చక్రపాణి పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

# బీఆర్‌ఎస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బీబీనగర్, అక్టోబర్ 2 : మండలంలోని పడమటిసోమారానికి చెందిన బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు ఆల్వ మల్లారెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా.. బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క జైపాల్‌రెడ్డి సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆల్వ వీరారెడ్డి, ఆల్వ బలవంతరెడ్డి, దాసరి బస్వయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు